- హైకోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణకు మార్గం సుగమం
- క్షేత్ర స్థాయిలో విచారణ అనంతరం అర్హులకు పట్టాదారు పుస్తకాలు
- భూ భారతి సదస్సులో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు

సాదా బైనామాలకు తొలగిన అడ్డంకులు



కాగజ్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అడ్డంకులు తొలగాయి. ఐదున్నర ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతులకు నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన జీవో 112 స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావడంతో పాటు ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారంపై విధివిధానాలను హైకోర్టుకు సమర్పించింది. ఈ మేరకు హైకోర్టులో ఉన్న పిల్‌ను కొట్టేసింది. ప్రభుత్వం సాదాబైనామాల దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు అడుగులు వేస్తోంది. 2020 నుంచి పెండింగ్ దరఖాస్తులు, భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులు 1,500లకుపై ఉన్నట్టు అధికారులు లెక్కలు తేల్చారు. ఏళ్లుగా రైతులు సాదా బైనామాల సమస్య ప్రధానంగా ఎదుర్కొంటు న్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్యలను పరిష్కరించేందుకు 2016లో జీవో 153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2 తేదీకి ముందు సాదా బైనామాలతో భూములను కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో12ను జారీచేసింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసిన సాదాబైనామాల ప్రక్రియ ముందుకు సాగలేదు. సాదాబైనామాల సమస్యపరిష్కారం కాకుండానే 20 అక్టోబరు 2020లో జీవో 112 ద్వారా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల చట్టాన్ని తెచ్చింది. ఈ జీవోను సవాల్ చేస్తూ నిర్మల్‌కు చెందిన దేవిదాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు జీవో అమలును నిలిపివేస్తూ 2020 నవంబరు 11న మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం సాదా బైనామాకు చట్టబద్ధత కల్పిస్తుందన్న ఆశతో అప్పటికే కొంత మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇవి పెండింగ్‌లోనే ఉన్నాయి. కానీ తాజాగా హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంలో తీసుకునే అంశాలను, సాదాబైనామాలకు చట్టబద్ధత ప్రక్రియ చేసే అంశాలను కూలంకషంగా సమర్పించడంతో హైకోర్టు పిల్‌ను కొట్టేసింది. దీంతో హైకోర్టు నుంచి క్లియరెన్స్ రావడంతో సాదాబైనామాలకు పట్టాలిచ్చేందుకు చర్యలకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ దిశగా అధికారులకు కూడా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని, కొత్తగా భూ భారతి చట్టం ద్వారా ఎన్ని వచ్చాయి అనే వివరాలను పంపించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

భూ హక్కుల కోసం..

రైతాంగం తమ భూ హక్కుల కోసం కార్యాయా ల చుట్టు తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు. 2020లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు భూ హక్కులను కల్పించే పట్టాదారు పాసు పుస్తకం 1971ని రద్దు చేసి కొత్త పాస్ పుస్తకాలు 2020 ధరణిని తీసుకవచ్చింది. కానీ సాదాబైనామాలతో పాటు అసైన్డ్ భూముల సమస్య పరిష్కారానికి ధరణిలో చోటు కల్పించలేదు. అలాగే గ్రామ రెవిన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయడంతో రైతులకు మరిన్ని కష్టాలు పెరిగాయి. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒక్కటిగా ఉన్న సాదాబైనామా గతంలో చాలా మంది రైతులు తెల్లకాగితాలపై, రెవిన్యూ స్టాంపులపై క్రయవిక్రయాలు చేశారు. ఇవీ అధికారికంగా కాక పోవడంతో బ్యాంకుల్లో వీరికి రుణాలు కూడా చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సదస్సుల్లో అధికంగా సాదాబైనామాలు, అసైన్డ్ భూముల సమస్యలు అధికంగా వచ్చాయి. సాదాబైనామాలపై మధ్యం తర స్టే ఉత్తర్వు ఎత్తివేయడంతో వీటికి లైన్ క్లియర్ అయింది. కాగా సాదాబైనామాల దరఖాస్తులు అర్హులను గుర్తించేందుకు అధికారులు గతంలో కొన్ని చేపట్టారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ మధూకర్‌ను వివరణ కోరగా సాదాబైనామాల దరఖాస్తుల విషయంలో ఇంత వరకు అధికారింగా ఉత్తర్వులు రాలేదన్నారు. ఉత్తర్వులు వస్తే పెండింగ్ దరఖాస్తులను పరిశీ లించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భవనాలను త్వరగా గుర్తించాలి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాల నిర్వహణకు భవనాలను త్వరగా గుర్తించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు, మున్సిపల్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల భవనం శిథిలావస్థలో ఉన్నదని అన్నారు. దీంతో అక్కడి విద్యార్థులను ఉమ్మడి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సర్దుబాటు చేశామని వివ రించారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆటంకం కలగకుండా కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీ నగర్‌లో గల సుప్రభాత్ పాఠశాల భవనంలో పాఠశాల, కళాశాల కొనసాగించేందుకు అవసరమైన భవన సదుపాయం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సిర్పూర్(టి) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. వారికి సరపడా భవన సదుపాయం, తరగతి గదులు, వంట శాల, తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు ఉండేలా చూసి నివేదికలు అందించాలని తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఉండే అద్దె వివరాలు అందించాలని సూచించారు. సమావేశంలో వరంగల్ జోనల్ అధికారి అరుణకుమారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీతోనే సిర్పూరు అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నజ్రూల్‌నగర్ బీజేపీ పార్టీకి చెందిన మాజీ సర్పంచి విజయ్ గరామీతో పాటు పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, కొంగ సత్యనారాయణ, అనూప్, సుజీత్, నిర్మల్ పాల్గొన్నారు.

పూజలు నిర్వహించి.. జెండా ఎగుర వేసి..

జైనూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పట్నాపూర్ సిద్ధేశ్వర్ సంస్థాన్‌లో శనివారం పరమ హంస సద్గురు పులాజీ బాబా జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాబా సతీమణి, ఇంగ్లే ధృపదాబాయి, తనయుడు ఇంగ్లే కేశవ్ రావ్, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జెండా ఎగుర వేశారు. భక్తుల కోసం బస్సులను ఆర్టీసీ అధికారులతో పా టు బాబా తనయుడు ఇంగ్లే కేశవ్‌రావ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థాన్ గౌరవ అధ్యక్షులు వామన్‌రావ్ ఇంగ్లే, మాజీ సర్పంచ్ ఖందారె బాలాజీ, ప్రధాన కార్యదర్శి దుక్రె సుభాష్, మాగాడె దాదా రావ్, కమిటీ సభ్యులు, రంగారావ్, గంగాధర్ పాల్గొన్నారు.

ధర్నాకు తరలిరావాలి

బెజ్జూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సెప్టెంబరు 1న నిర్వహించే పాత పెన్షన్ సాధన సభ, ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి రావాలని టీజీఈ జేఏసీ నాయకులు కోరారు. స్థానికంగా శుక్రవారం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో నాయ కుడు అబ్దుల్ ఖమర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో గౌరిశంకర్, సాయిరాం, వైకుం ఠం, రాజేశ్వర్, రాజన్న, ధమ్మయ్య, తపన్, వసంతరావు, సురేష్, గట్టయ్య, బాబా పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్లు విడుదల

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంకు సంబంధించిన గోడ ప్రతులను శుక్రవారం టీజీజేఏసీ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ నాయకుడు శ్రీపాద పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

బెజ్జూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగంపై రైతులు జాగ్రత్తలు పాటించాలని కాగజ్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ నాగరాజు అన్నారు. మండలంలోని చిన్నసిద్దాపూర్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ అంజల్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకవర్గ సమావేశంలో తీర్మానాలు

బెజ్జూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు తీర్మానాలు చేశారు. సంఘం మాజీ కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, ఇన్‌చార్జి మాజీ కార్యదర్శి సంజీవ్ సహకార సంఘంలో పలు అవకతవకలపై టీజీసీఎస్ 1964 చట్టం కింద సెక్షన్ 51 విచారణ నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి రికవరీతో పాటు క్రిమినల్ చర్యల గురించి సిఫారసు చేయడానికి తీర్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు శ్రీవర్ధన్, కోటేష్, బాపు, కార్యదర్శి త్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఆధార్ సేవలు ప్రారంభం

లింగాపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆధార్ సేవలు పునఃప్రారంభించామని నిర్వహకులు బానోత్ ప్రసాద్, శ్రీవివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిర్పూర్(టి), ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): లోనవెల్లికి చెందిన గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన వెంకటి కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని కోనప్ప హామీ ఇచ్చారు.

గిరిజనుల ఆరాధ్యుడు భీంరావు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల ఆరాధ్యుడు కోట్నాక భీంరావు అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి కోట్నాక భీంరావు వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో నిర్వహించారు. వర్ధంతి వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులురాలు ఈశ్వరిబాయి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావు, గిరిజన సంఘాల నాయకులు హాజరయ్యారు. భీంరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై భీంరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, అర్జుమాస్టర్, యాదవరావు, పోచయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వాంకిడిలో భీంరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



భీంరావు విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు, అధికారులు

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి కోట్నాక భీంరావు వర్ధంతిని పురస్క రించుకుని మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్‌కుమార్, అశోక్, సదాశివ్, బ్రహ్మయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండలం కేంద్రంలోని గాంధీచౌక్‌లో గల ఆదివాసీ నాయకుడు, మాజీ మంత్రి కోట్నాక భీంరావు విగ్రహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావుతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ కేంద్రే శివాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మరావు, మాజీ సర్పంచులు ఆత్రం రాజేశ్వర్, ఆర్క నాగోరావు, ఆత్రం ఓంప్రకాష్, మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆత్రం వెంకట్‌రావు, కుడ్మేత యశ్వంత్‌రావు, గ్రామ పెద్దలు ఆత్రం ఆనంద్‌రావు, దుర్వా మోతిరాం, గేడం యశ్వంత్‌రావు, ఆత్రం నాగోరావు, సిడం సుభాష్, మెస్రం శ్రీరాం, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సమర్థవంతంగా, త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు, ఏపీవోలు, ఏపీఎంలు, హౌసింగ్, ఇంజనీరింగ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, వన మహోత్సవం, ఎన్నికల నిర్వహణ, పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, నిరుపేదలకు ఆర్థిక సహాయం, విద్యా సంస్థలు, వైద్య సిబ్బంది క్యాంపుల నిర్వహణ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీవో భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ అవయవాలు, సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు చేయూత అందించడం సంతోషంగా ఉందని, సమగ్ర శిక్షణ తెలంగాణ, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

మృతదేహం లభ్యం

రెబ్బెన, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన నవేగాం శివారులో చేను సమీపంలో కుళ్లిన మృతదేహం కన్పించింది. ఈ మేరకు గ్రామస్థులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయి గుర్తు పట్టలేనంతగా ఉంది. ఈ మేరకు కార్యదర్శి చంద్రమోహన్ గౌడ్ పోలీసుకు ఫిర్యాదు చేశారు.

పల్లె దవాఖాన పరిశీలన

కాగజ్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ కోసినిలోని పల్లె దవాఖానను శుక్రవారం ఎంపీడీవో కోట ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మందుల స్టాక్‌తో పాటు ఇతర సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి రాజేశ్వర్, అంగన్‌వాడీ కార్యకర్త గంగాభవాని సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష్మీపూర్‌లో కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న సీఐ సంతోష్‌కుమార్

సిర్పూర్(టి), ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశా ల మేరకు కౌటాల సీఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థులు, యువకులతో మాట్లాడారు. యువత వ్యసనాలకు, అసాం ఘిక కార్యక్రమాలు, పేకాట, మద్యం, మట్కాకు దూరంగా ఉండాలన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బెల్లం పానకం ధ్వంసం చేశారు. ధ్రువ పత్రాలు లేని 36 వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సై కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ఓ గిరిజన మహిళ చికిత్స కోసం మంచిర్యాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుందనే విషయం తెలుసుకొని అర్ధరాత్రి ఎమ్మెల్యే కోవ లక్ష్మి చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నారు. ఓ గిరిజన గర్భిణి కుటుంబంలో తగాదాలతో విషం తాగడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మంచిర్యాలకు తరలించాలని సూచించారు. దీంతో ప్రభుత్వ అంబులెన్స్ ఏర్పాటు చేయమని కోరారు. తమ దగ్గర లేదని వారు సమాచారం ఇవ్వడంతో బాధితులు రాత్రి వేళ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంటికి వెళ్లి విషయం తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా వైద్యాధికారితో పాటు సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసినా లిఫ్టు చేయలేదని తెలిపారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన ఎమ్మెల్యే పరిస్థితిని అడిగి తెలుసుకుని అక్కడి నుంచి మరో సారి సూపరింటెండెంట్‌కు ఫోన్ చేయగా అంబు లెన్స్ అందుబాటులో లేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న అంబులెన్స్‌తో సొంత డబ్బులతో డీజిల్ పోయించి గిరిజన మహిళను మంచిర్యాలకు తరలించారు.

పంట నష్టంపై సర్వే

పెంచికలపేట, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెడ్వాయి, దర్గాపల్లి గ్రామాల్లో శుక్రవారం మండల వ్యవసాయాధికారి మనీషా పంట నష్టం సర్వే నిర్వహించారు. వరద ఉధృతికి పంట దెబ్బతిన్న రైతుల వివరాలతో వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మంలంలోని లక్ష్మీపూర్, పారిగాం, టోంకిని తదితర గ్రామాల్లో పెన్‌గంగా బ్యాక్‌వాటర్‌తో నష్ట పోయిన పత్తి, వరి, తదితర పంటలపై శుక్రవారం జిల్లా కలెక్టర్, వ్యవసాయాధికారుల ఆదేశాల మేరకు ఏవో గిరీష్‌కుమార్ పరిశీలించారు ఆయన వెంట ఏఈవోలు రవికుమార్, విశాల్, నేహతబసుం, శోభ తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ గ్రామ పంచాయతీల్లో ప్రతినిత్యం పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల తదితర ప్రభుత్వ పథకాలలో పనులను నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు రాకుండా ప్రజల ఆరోగ్యం కాపా డుతూ పారిశుధ్య కార్మికులు సేవలందిస్తున్నారన్నారు. 2019లో మల్టీపర్పస్ వర్కర్ విధానం వచ్చిన తరువాత అందరు అనేక పనులు చేయా లనే నిబంధన వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయాని చెప్పారు. విద్యుత్, ట్రాక్టర్ నిర్వహణలో పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపా రు. అయినా ప్రతి నెల వేతనాలు రాని దుస్థితి ఉందన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీపీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో ఉద్యోగులు, కార్మికులు, సీఐటీయూ నాయకులు మోరేశ్వర్, శ్రీకాంత్, వసంత్, నాగేష్, విలాస్, సంతోష్, రాజు, జైవాంత్, బాలు, నాగేష్, సంజు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు

ఆత్మహత్య కేసులో ఒకరికి జైలు శిక్ష

మంచిర్యాలక్రైం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం చున్నంబట్టివాడకు చెందిన సుబారత్ శ్రీసాయికి 16ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.21వేల జరిమాన విధించినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపూర్‌కు చెందిన పుష్పలత అలియాస్ శ్రీలతకు సుబారత్ శ్రీసాయితో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలం సాఫీగా సంసారం సాగినప్పటికీ శ్రీసాయి అదనపు కట్నం కోసం భార్యను వేధింపులకు గురి చేశాడు. దీంతో 2019 డిసెంబర్‌లో శ్రీలత ఆత్మహత్యకు పాల్పడింది. శ్రీలత బంధువుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ రాజమౌళిగౌడ్ కేసు నమోదు చేసి శ్రీసాయిని రిమాండ్‌కు పంపించారు. కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి వీరయ్య సుబారత్ శ్రీసాయికి 16 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ21వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సాక్షాలు ప్రవేశపెట్టిన ప్రమోద్‌రావును, హెడ్‌కానిస్టేబుల్ రాజన్నను, వెంకటేశ్వర్లును, సీపీ అంబర్‌కి షోర్‌ఝా, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాశ్ అభినందించారు.

పీఎం జుగాతో అభివృద్ధి

కెరమెరి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పీఎంజుగా పథకంతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో అంజద్‌పాషా అన్నారు. మోడి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రకాష్, ఎఫ్‌ఆర్వో మజారోద్దీన్, ఏఈ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పీఎంజుగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గౌరి శంకర్, ఎంఈవో సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ, మిషన్ భగీరథ ఏఈ అభిలాష్, ఏపీఎం మోహన్‌లాల్, ఏపీఓ రాజన్న, హెల్త్ సూపర్‌వైజర్ శారద తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్ పోస్టుకు సెలవు



- స్పీడ్ పోస్టులో విలీనం
- పెరిగిన సాంకేతికతే కారణం
- సెప్టెంబరు 1 నుంచి అమలుకు తపాలాశాఖ కీలక నిర్ణయం

వాంకిడి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సర్ పోస్టు... మేడమ్ పోస్టు... పల్లెల్లోకైనా.. పట్టణాల్లోనూ ఉత్తరాలు మోసుకొని వచ్చే వారధి పోస్టుమాన్. సైకిల్‌పై వచ్చి బెల్ మోగిస్తూ చేతిలో ఉత్తరాన్ని పెడితే చదవాలనే ఆతృత ఉండేది. సైన్యంలో పహరా కాస్తున్న జవాను.. తల్లిదండ్రులు, భార్యకు లేఖ ద్వారా ఇచ్చిన సందేశం, నిరుద్యోగికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందన్న కబురందించే ఉత్తరం, మనసులో మాటను చెప్పలేక కవితలు రాసిన ప్రేమ భావం. సెలవులకు పిల్లలతో కలిసి ఇంటికి రమ్మని పిలుస్తూ కూతురు, అల్లుడికి అందించే ఆహ్వానం, క్యాంటిన్ ఖర్చులు, పుస్తకాలకు డబ్బులు పంపమని నాన్నగారికి విన్నపం, ఇలా సందర్భమేదైనా అన్ని రకాల భావాలను అందించే ఉత్తరం ప్రస్తుతం రాసేవారు కరువయ్యారు. మారుతున్న కాలంతో పాటు ఉత్తరం కనుమరుగైంది.

తపాలాసేవల్లో మార్పులు

తపాలా సేవల్లో మార్పులు వచ్చాయి. ఒక నాడు ఉత్తరాల బట్వాడాకు, మనీ ఆర్డర్లు పంపేందుకు, పొదుపు పథకాలు అందిచేందుకు ప్రధానకేంద్రాలుగా పోస్టాఫీసులు ఉన్నాయి. నేడు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు సేకరిస్తూ, బీమాపాలసీలు అందిస్తూ బ్యాంకులుగా రూపాంతరం చెందాయి. ప్రజలు కూడా అందివచ్చిన టెక్నాలజీ, స్మార్ట్‌ఫోన్లకు అలవాటు పడ్డారు. సెల్‌ఫోన్లు విరివిగా వినియోగించడం వంటి కారణాలతో ఉత్తరాలు కనుమరుగయ్యాయి. పార్శిళ్ల వంటివి పంపాలంటే ప్రైవేటు సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం తపాలా కార్యాలయాల్లో పోస్టు కార్డులు, ఇన్‌లాండ్, బుక్‌పోస్టు లెటర్లు కనిపించడంలేదు.

బ్రిటిష్ కాలం నాటిది..

పోస్టల్ శాఖలో రిజిస్టర్ పోస్టుది సుదీర్ఘ చరిత్ర. 1854లో బ్రిటిష్ కాలంలో మన దేశంలోకి ప్రవేశపెట్టిన పోస్టుబాక్సులు ఇకపై కనుమరుగు కానున్నాయి. రెండు దశాబ్దాల క్రితం వరకు ప్రజలు పోస్టుబాక్సులు, ఉత్తరాలతో విడదీయరాని బంధాన్ని పెనవేసుకున్నారు. బంధువులు, స్నేహితులకు రాసిన ఉత్తరాలు, గ్రీటింగ్ కార్డ్స్, అభిమాన రచయితలు, సినీతారలకు రాసిన లెటర్స్‌తో పాటు ఊరు పేరు లేకుండా రాసే ఆకాశరామన్న ఉత్తరాలు ముందు ఈ పోస్టుబాక్సుల్లో పడేస్తే.. అక్కడి నుంచి చేరాల్సిన చోటుకు చేరేవి. పెరుగుతన్న టెక్నాటజీని దృష్టిలో పెట్టుకుని ఖర్చులు తగ్గించుకునే చర్యలో భాగంగా పోస్టుబాక్సులు తొలగించనున్నారు. దేశ్యాప్తంగా సెప్టెంబరు 1 నుంచి రిజిస్టర్డ్ పోస్ట్ సేవలు నిలిపివేయనున్నట్లు శాఖాధికారులు వెల్లడిస్తున్నారు. కొంత కాలంగా ఇంటర్నెట్, డిజిటల్ కమ్యూనికేషన్ల వల్ల సాధారణ రిజిస్టర్ పోస్టులు, పోస్టు బాక్సుల ఉపయోగం గణనీయంగా తగ్గిపోయింది. ఇకపై ఈ సేవను స్పీడ్‌పోస్ట్‌లో విలీనం చేయడం ద్వారా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ట్రాకింగ్‌లో కచ్చితత్వాన్ని, డెలివరీ వేగాన్ని ఆపరేషనల్ ఎఫిషియన్సీని మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీవైఎస్‌వో రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వెంకటేష్ దోత్రే హాజరై ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ధ్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్‌లో పాల్గొని జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీడబ్ల్యూవో భాస్కర్, ఏసీఎంవో ఉద్ధవ్, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): రెబ్బెనలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. సాయి విద్యాలయం పాఠశాలలో సెపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా సెపక్‌తక్రా రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ దేశం మరిచిపోలేని క్రీడాకారుల్లో ధ్యాన్‌చంద్ ఒకరని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్‌తక్రా ఆర్గనైజేషన్ సెక్రటరి మల్లేష్, సాయి విద్యాలయం ప్రిన్సిపల్ డి.సంజీవ్ కుమార్, అంతర్జాతీయ క్రీడాకారుడు జి.అనిల్ కుమార్ గౌడ్, జాతీయ స్థాయి సీనియర్ క్రీడాకారులు రాజేందర్, సాయితేజ పాల్గొన్నారు.

వరదలకు పంట నష్టంపై నివేదిక సమర్పించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కలిగిన నష్టాలపై పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై, ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలోని రహదారులు, వరదనీటి తాకిడికి కోతకు గురైన కల్వర్టులు తెగిపోయినందున వాటి నష్టాల నివేదికలను అందించాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల కాలువలు గండ్లు పడ్డాయని, భారీ వర్షాల వల్ల ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో 15 వేల ఎకరాలలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. విద్యుత్‌శాఖ పరిధిలో స్తంభాలు పడిపోవడం, తీగలు తెగి పోవడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవడం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెల ఫొటోలతో కూడిన వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఇతర శాఖలలో జరిగిన నష్టాలను నివేదిక రూపంలో అందించినట్లయితే బాధితులకు పరిహారం అందించేందుకు నిధులు మంజూరు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

అభ్యంతరాలు తెలియజేయాలి..

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఓటర్ల ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేయడం జరిగిందని, ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 28న అన్ని గ్రామ పంచా యతీలలో, మండల కార్యాలయాల్లో ప్రదర్శించామని చెప్పారు. ఈ నెల 30న అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాల్లో రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓ టరు జాబితాలోని పేర్లు, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకరించనున్నామని తెలిపారు. ఈ నెల 31న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబరు 2న జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జిల్లాలో 3,53,904 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల అర్హత గల ఓటర్లు తమ ఓటు అవకాశాన్ని వినియో గించుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరిం చాలని కోరారు. సమావేశంలో డీపీవో భిక్షపతి, జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు వద్ద గోదావరి ఉగ్రరూపం

లోతట్టు ప్రాంతాలు జలమయం
వేల ఎకరాల్లో నీట మునిగిన పంటలు
అన్నారం- సుందరసాల బ్రిడ్జిపై నిలిచిన రాకపోకలు



నీట మునిగిన పంటలు

చెన్నూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వేలాది ఎకరాల్లో పత్తి, వరి పంటలు నీట మునిగాయి. అన్నారం-సుందరసాల బ్యారేజీ వద్ద రహదారిపై వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల శ్రీరాంసాగర్ , కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లను ఎత్తి అధికారులు గోదావరి నదిలోకి నీటిని వదులుతుండడంతో శుక్రవారం చెన్నూరు వద్ద గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. సోమనపల్లి, నాగాపూర్, బీరెల్లి, పొక్కూరు, నర్సక్కపేట, సుందరసాల, వెంకంపేట, నారాయణపూర్, చెన్నూరు , చింతలపల్లి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని పంటలన్నీ నీట మునిగాయి. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సుందరసాల బ్రిడ్జి వద్ద రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో ఇటు మంచిర్యాల జిల్లా అటు భూపాలపల్లి జిల్లాలకు రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. దీంతో ప్రయా ణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎటు ప్రయాణీకులు అటే ఉండిపోయారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత వారి వారి గమ్యస్థానాలకు బయలుదేరి వెళ్లారు. అలాగే సుందరసాల, నర్సక్కపేల గ్రామాల మధ్య ఉన్న కల్వర్టుపై భారీగా వరద నీరు కమ్మడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మల్లికార్జున్ కోరారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి వదులుతుండడంతో బారీగా వరద నీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎవరు కూడా నది ప్రవాహం వైపు వెళ్లకూడదని సూచించారు. ఆయా గ్రామాల కార్యదర్శులను అప్రమత్తం చేసి అక్కడే ఉండాలని ఆయన కోరారు.

గ్రంథాలయాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ఆయన చాంబర్‌లో గ్రంథాలయ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు దినపత్రికలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో కౌటాల, రెబ్బెన, కెరమెరి మండల కేంద్రాల్లో ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నందున ఇతర భవనాలలోకి మార్చాలని చెప్పారు. తిర్యాణిలో నూతన గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశంలో డీపీవో భిక్షపతి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సరిత, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

కాగజ్‌నగర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ 22వ వార్డులో శుక్రవారం నూతన విద్యుత్ స్తంబాలను అధికారులు ఏర్పాటు చేశారు. తరుచూ విద్యుత్ సమస్యలో అంతరాయం ఏర్పడుతుండడంతో మాజీ కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అధికారులు విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ఉద్యోగుల డిమాండ్లను అసెంబ్లీలో చర్చించాలి

మందమర్రిటౌన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానంగా చర్చించాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వెంకటస్వామి , కేంద్ర కమిటీ నాయకులు అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఏరియాలోని కేకే5 గని వద్ద శుక్రవారం కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏ మేరకు లాభాలు వచ్చాయో చెప్పాలని, 35 శాతం లాభాల వాటా ప్రకటించాలన్నారు. సొంతింటి పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పెరిక్స్‌పై ఇన్‌కంటాక్స్‌ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. ఉద్యోగుల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణిలో మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రులను ఆధునీకరించాలని, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌లను, ఆక్సిజన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కూలిపోయే దశలో ఉన్న క్వార్టర్లను తొలగించి నూతన క్వార్టర్లను నిర్మించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మా బతుకులతో సింగరేణి చెలగాటం

శ్రీరాంపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మా బతుకులతో సింగరేణి చెలగాటం ఆడుతోందని శ్రీరాంపూర్ ఓసీపీ నిర్వాసిత గ్రామాలైన సింగాపూర్, తాళ్లపల్లి రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఓసీపీ నిర్మాణంలో తమ భూములను తీసుకున్నారని, కానీ తమలో కొందరికి ఇంకా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయలేదని, జీవో డబ్బులు రాలేదని, దోబీ ఘాట్లు నిర్మించుకుంటే కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల గురించి యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి వెంటనే స్పందించి దోబీఘాట్లు, రజక కమ్యూనిటీ హాలు, మడేలయ్య గుడి నిర్మించి, నష్టపోయిన రజకులకు పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ముస్కె చందర్, జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు నడిగొడ తిరుపతి, బీజోస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు రాంచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు 35 శాతం లాభాలు చెల్లించాలి



జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మందమర్రిటౌన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యో తి): సింగరేణిలో 2024-25 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని శుక్రవారం టీబీజీకేఎస్ నాయకులు స్థానిక జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, చెన్నూరు ఇన్‌చార్జి రాజారమేష్ మాట్లాడుతూ కార్మికుల సొంతింటి పథకా న్ని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నా రు. పెరిక్స్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలన్నారు. విజిలెన్స్‌లో ఉన్న పెండింగ్ డిపెండెంట్ 325 కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. నూతన క్వార్ట ర్లను నిర్మించాలని, ఉద్యోగులకు సంబంధించి పకడ్బందీ రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం తాము అనారోగ్యంతో మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులను వెంటనే అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి ప్రభుత్వం చెల్లించాలని 43 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల సాధన, సమ స్యల పరిష్కారం కోసం తమ యూనియన్ పోరాటాలు చేస్తుందన్నారు. కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బెల్లం అశోక్, ఒడ్నాల రాజన్న, బాబురావు, శ్రీనివాస్, లక్ష్మణ్, తిరుపతి, శివ, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది మోసపోవద్దు

శ్రీరాంపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఇతర యూనియన్లు చెప్పే తప్పుడు మాటలు నమ్మి సిబ్బంది మోసపోవద్దని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా అన్నారు. ఎస్ఆర్‌పీ 3, 3ఏ గని మైనింగ్ సిబ్బందితో శుక్రవారం ఆయన సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. మైనింగ్ సిబ్బంది అన్‌ఫిట్ అయితే సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు త్వరలో సర్క్యులర్ రానుందన్నారు. 2016, 2017 బ్యాచ్‌లకు చెందిన సిబ్బందికి పదోన్నతులు కల్పించేందుకు, ఎన్‌ఓసీ ఇప్పించేందుకు, అండర్ మేనేజర్ పరీక్షలు రాసేందుకు యాజమాన్యాన్ని ఒప్పిస్తామన్నారు. డిప్లొమా, నాన్ డిప్లొమా అని రెండుగా విడగొట్టేందుకు కుట్ర జరుగుతోందని తెలిపారు. కార్యక్ర మంలో మైనింగ్ స్టాఫ్ ఏరియా ఉపాధ్య క్షుడు అడ్డు శ్రీనివాస్, కార్యదర్శి బాలకృ ష్ణ, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి సురేష్, పిట్ కార్యదర్శి మురళీ చౌదరీ, ఉపాధ్యక్షుడు తౌటం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం



జీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం తీవ్రంగా అలసత్వం వహిస్తోందని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టి జీఎం ఎం. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ, సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిందని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అన్నారు. కొత్త బొగ్గు గనులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారని, ఇది అత్యంత దారుణమైన విషయమని అన్నారు. సంస్థ భవిష్యత్తు, కార్మికుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. కార్మికుల హక్కులను కాపాడడం, సాధించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు వెనకబడ్డాయని చెప్పారు. లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, ఆదాయపు పన్నును యాజమాన్యమే చెల్లించాలని, మెడికల్ బోర్డుకు వెళ్లే ప్రతీ కార్మికుడిని అన్‌ఫిట్ చే యాలని, ప్రభుత్వం నుంచి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయలు రాబట్టాలని, వయస్సు పరిమితి పెంచిన వారికి పదో తరగతి లేకున్నా వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏరి యా ఉపాధ్యక్షు డు బండి రమేష్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, మాజీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాదుల భాస్కర్, వెంగళ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

లింగాపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నామని ఎంపీ డీవో రామచందర్ అన్నారు. స్థానికంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారంగా ఓటరు ముసాయిదా జాబితా పంచా యతీ కార్యాలయల్లో ప్రదర్శించామని చె ప్పారు. దీనిపై వివరాలు తెలియజేసేం దుకే సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా పార్టీల నాయకులు హాజరై అభిప్రాయాలు తెలియజేయాలని ఎంపీడీవో కోరారు.

కెరమెరి,(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాపై వార్డుల వారీగా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించనున్నారు.

సేవలతోనే గుర్తింపు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు లభిస్తుందని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. జిల్లాలోని అటవీ శాఖలో సెక్షన్ అధికారిగా పని చేసి పదవీ విరమణ పొందిన పెరిక మల్లయ్యకు జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జోడేఘాట్ ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో జ్ఞానేశ్వర్ అధ్యక్షత నిర్వహిం చిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మల్లయ్య దంపతులను అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు గోవింద్ చంద్ సర్దార్, శ్రీనివాస్, వెంకట కృష్ణ, రాజశేఖర్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కటయ్యారు.. బడిని తెరిపించారు..

● ఆరేళ్ల తరువాత మళ్లీ తెరుచుకున్న పాఠశాల ● గ్రామస్థులు, పూర్వ విద్యార్థుల పూర్తి సహకారం


కొత్త కొమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల


విద్యార్థులను చదివిస్తున్న ప్రైవేట్ టీచర్

లక్సెట్టిపేట, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): బడిలో విద్యార్థుల సంఖ్య లేదని అప్పటి ప్రభుత్వం పాఠశాలను మూసి వేసింది. దీంతో పిల్లలను మరో పాఠశాలకు పంపించారు తల్లిదండ్రులు. బడి మూత పడడంతో కళతప్పినట్లయింది. కానీ పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు అంతా ఒక్కటై మళ్లీ పాఠశాలకు ప్రాణం పోశారు. లక్సెట్టిపేట మండలం కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి ఇది. ఇక్కడి పాఠశాలలో విద్యా ర్థుల సంఖ్య లేదని పాఠశాలను గత ప్రభుత్వం మూసివేసింది. గ్రామస్థులంతా చాలా సార్లు అధికా రుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించు కోలేదు. పాఠశాలను తెరిచే అవకాశం లేదని తేల్చి చెప్పింది. ఇలా పాఠశాలను మూసేసి ఆరేళ్లు గడిచిపోయింది.

గ్రామస్థులు, పూర్వ విద్యార్థుల సహకారం

కొమ్ముగూడెం పాఠశాలను ఎలాగైనా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో గ్రామస్థులతో కలిసి ఒక పూర్వ విద్యార్థి ముందగుడు వేశాడు. ఇంకే ముంది గ్రామస్థులతో సంప్ర దింపులు జరిపి పూర్వ విద్యార్థులందరినీ ఒక్క చోటకు చేర్చారు. వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి పాఠశాల అభివృద్ధి చేయాలని చర్చించు కున్నారు. ప్రైమరీ స్కూల్ అవడంతో పాఠశా లలో ప్రై వేట్ ప్లేస్కూల్‌కు దీటుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు.

పూర్వ విద్యార్థులు తలా ఒక చేయి వేసి తోచినంత సాయం చేసుకున్నారు. సుమారుగా రూ.1.5లక్షల రూపాయలు జమ చేసి పాఠశా లను ఒక దేవాలయంగా మార్చేసారు. ప్రైవే టుకు దీటుగా ఉండే విధంగా చిన్న పిల్లలు, విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఆట వస్తువులు, వివిధ పరికరాలను కొనుగోలు చేసారు. ప్రస్తుతం ఆపాఠశాలను ఇప్పుడు చూసిన వాళ్లంతా ఆచ్చర్యపోయే విధంగా తయారు చేసారు. గ్రామస్థులు సైతం 5వ తరగతి లోపు పిల్లలను అందరిని ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు. అంతే కాకుండా గ్రామ మాజీ ఎంపిటీసి సభ్యురాలైన సందెల సుజాత సురేష్ స్వచ్ఛందంగా విద్యార్థులను తరలించేందుకు సొంత ఖర్చులతో ఆటోల ను కూడా ఏర్పాటు చేశారు. వీరందరి సహకారంతో పాఠశాల ఇప్పుడు కళకళలాడుతోంది.

ఎమ్మెల్యే చొరవతో తెరుచుకున్న పాఠశాల..

పాఠశాల మూసేయడంతో గ్రామస్థులంతా కలిసి సమస్యను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావును కలిసి విన్నవించారు. తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పాఠశాలను తెరిపించారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే ఆంగ్ల మాధ్యమానికి కూడా అనుమతులు తీసుకువస్తానని చెప్పడంతో గ్రామస్థులంతా ఆయన మాటకు కట్టుబడి విద్యార్థుల సంఖ్య పెంచడంతో ఇచ్చిన మాట ప్రకారం ఆగ్లమాధ్యమంలో భోదించేందుకు కూడా అనుమతులు ఇప్పించారు.

చాలా సంతోషంగా ఉంది... సంధ్యారాణి, పాఠశాల హెచ్‌ఎం

పూర్వ విద్యార్థులు గ్రామసుల సహకారం ఈపాఠశాలకు ఉండటం చాలా సంతోషంగా ఉంది. అందరి సహకారంతో పాఠశాలలో అన్నీ సమకూర్చారు. నిత్యం పాఠశాలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల గోడలపై కూడా చిత్రాలు గీయడంతో పిల్లలు ఎంతో ఆనందంగా ఉంటున్నారు.



ఐదేళ్లు కష్టపడ్డాను..: సందెల సురేష్

ఈపాఠశాల ఆరేళ్ల నుంచి మూత పడింది. పాఠశాల తెరవాలని నాభార్య ఎంపీటీసీగా ఉన్న ఐదేళ్లు అధికారులను అప్పటి ప్రభుత్వాన్ని ప్రాధేయపడ్డా స్పందన లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యేకు ఒక మాట చెప్పడంతోనే గ్రామస్థులతో మాట్లాడి పాఠశాల తెరిపించాడు. ఇప్పుడు ఈ పాఠశాల మండలంతోనే టాప్ ప్రీ ప్రైమరీ పాఠశాలగా నిలిచింది.



వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశా..: బొప్పు సుమన్, గ్రామస్థుడు, పూర్వ విద్యార్థి

పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులను, పూర్వ విద్యా ర్థులను ఏకం చేస్తూ ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసాను. గ్రూప్ ప్రారంభంలో కొంత మంది స్వచ్ఛం దంగా ముందుకు వచ్చారు. ఎలాగైనా సరే అనుకుని ప నులు మొదలు పెట్టాము. అందరి సహకారంతో సుమారు లక్ష యాభైవేల రూపాయల వరకు జమయ్యాయి. ఆట వస్తువులు, పేయింటింగ్, మధ్యాహ్న భోజన సామగ్రి, ఫర్నిచర్‌తో పాటు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి ఒక స్పెషల్ టీచర్‌ను పెట్టి మేము పోగు చేసిన దాంట్లో నుంచి వేతనం ఇస్తూ పిల్లల పర్యవే క్షణ, భోదన కోసం ఏర్పాటు చేసాము.



వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ


ఎంపీ వంశీ కృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్‌లకు వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

నస్పూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : వర్షకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ అన్నారు. నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శుక్రవారం తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగుల వివరాలు, అందుతున్న వైద్య గురించి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది వివిధ సమస్యలపై ఎంపీకి వినతి పత్రం అందించారు. అనంతరం రోగుల సౌకర్యార్థం యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాక వెంకట స్వామి జ్ఞాపకార్థం కుర్చీలను ఎంపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీతో పాటు జిల్లా వైద్యాధికారి హరిష్ రాజ్, వైద్య సిబ్బంది, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మారుతి, హరికృష్ణ పాల్గొన్నారు.

వ్యాపారులకు ఇబ్బందులు కలిగించొద్దు

బెల్లంపల్లి, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో రహదారి వెడల్పు పనులను వ్యాపారులకు ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి చేయాలని రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే సింగరేణి ఆసుపత్రి నుంచి కొత్త బస్టాండ్ వరకు వందఫీట్ల రహదారులను ఏర్పాటు చేస్తామని శంకు స్థాపన పనులు ప్రారంభించారన్నారు. రోడ్డు వెడల్పుతో ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్నవారు ఉపాధి కోల్పోతున్నారని వీరికి ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. వ్యాపారస్తులకు అనుకూలంగా రహదారులు వెడల్పు చేయాలని అధికారులు వ్యాపారస్తులను భయాందోళనకు గురి చేయవద్దన్నారు. మణిరాంసింగ్, చాంద్‌పాషా, మహేందర్, శంకర్, తిరుపతి, రాజుకుమార్‌లు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

భీమిని, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఉల్లాస్ (నవభారత అక్షరాస్యతర కార్యక్రమం)పై హెచ్‌ఎంలు, రిసోర్స్‌పర్సన్లు, ఉపా ధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వందశాతం అక్షరాస్యత నమోదు కోసం గ్రామాల్లో ఒక్కో వలంటీరు పది మందిని అక్షరాస్యులుగా చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, ఎంపీడీవో గంగామోహన్, ఎం ఈవో కృష్ణమూర్తి, ఏపీఎం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఓరియంట్ ఎన్నికల్లో సత్యపాల్‌రావు విజయం

(5వ పేజీ తరువాయి)

కృషి చేయడంతో పాటు విద్య, వైద్య సౌకర్యాలను మెరుగుపరు స్తానన్నారు. స్థానిక యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ విజయాన్ని అన్నయ్య మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకు చిన్న కానుకగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్మికులందరూ కంపెనీ గేటు నుంచి కొమురం భీం విగ్రహంతో పాటు ఓరియంట్ కాలనీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించి ఎన్నికలను ప్రశాంతంగా ముగించారు.

గడ్డం బ్రదర్స్‌కు బిగ్‌షాక్...

ఓరియంట్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, చెన్నూర్ ఎమ్మెల్యే కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్‌తో పాటు పెద్దపల్లి ఎంపీగడ్డం వంశీ బలపరిచిన అభ్యర్థి పుస్కూరి విక్రమ్‌రావు ఓటమిపాలవడంతో గడ్డం బ్రదర్స్‌కు బిగ్ షాక్ తగిలింది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఒంటరి పోరాటం చేసి విజయం సాధించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓటరు తుది జాబితా స్పష్టంగా ఉండాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నవెల 31 లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 30న మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఈ నెల 30 వ తేదీ వరకు ఓటరు జాబితాపై అభ్యంతరావు, దరఖాస్తులు తీసుకుంటామని, 31న అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

భీమారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గీత విద్యాలయం పాఠశాలలో శుక్రవారం మంచిర్యాలకు చెందిన ప్రముఖ డెంటిస్ట్ వైద్యులు శ్రీకాంత్, సుమలతలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పంటి పరీక్షలు నిర్వహించారు. పలువురికి మందులు అందజేశారు. తమ వద్ద వంకర పళ్లు, ఎత్తు పళ్లు, సందు పళ్లు, పిప్పిళ్లు వంటి దంత సమస్యలకు వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది సత్యం, తిరుపతి, మంగ, సంగీత, విజయలక్ష్మీ, పద్మ, శ్యామల పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలక్రైం, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులతో సమానంగా రూ.17500వేతనం అందించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు సంఘం గౌరవ అధ్యక్షులు సుదమల్ల హరిక్రిష్ణ, నాయకులు రాజు, చిన్న మల్లయ్య, నర్సయ్య, లచ్చమ్మ, అర్జమ్మ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పంటలు వర్షార్పణం..

(5వ పేజీ తరువాయి)

ఇప్పటి వరకు కురిసిన వర్షాల కారణంగా రైతులకు జరిగిన నష్టాన్ని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేసి, సంబంధిత రిపోర్టును ప్రభుత్వానికి అందజేస్తూ వస్తున్నారు. దాదాపు ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బాధిత రైతులకు పరిహారం అందకపోగా, ప్రతిపాదనల దశలోనే మగ్గుతున్నట్లు తెలుస్తోంది. మార్చి నుంచి మే వరకు జరిగిన నష్టం అధికారుల అంచనా ప్రకారం రూ. 3 కోట్ల 50 లక్షల 63 వేల 250 ఉంటుంది. అలాగే ఆగస్టులో 28వ తేదీ వరకు సుమారు రూ. 25 కోట్ల మేర నష్టం వాటిల్లగా ఇంకా వర్షం, వరదల ప్రభావం కొనసాగుతుండటంతో నష్టం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

సీఎం ఆదేశాలతోనైనా పరిహారం అందుతుందా..?

రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా గోదావరి ఉగ్రరూపం దాల్చడం వల్ల భారీ నష్టం సంభవించింది. వరదల ప్రభావాన్ని పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 28న ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి, రిపోర్టును ప్రభుత్వానికి అందించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వయంగా సీఎం ఆదేశించడంతో అధికా రులు ఉరుకులు, పరుగుల మీద నష్టం అంచనా వేస్తు న్నారు. కనీసం ఇప్పుడైనా నష్టపరిహారం అందుతుందే మోనని రైతులు గంపెడాశతో ఉన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చెన్నూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగ్రాజ్‌పల్లి, దుగ్నేపల్లి, సుందరసాల, ముత్తరావుపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయా ధికారి చాత్రు నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. ఎరువుల అమ్మకాలు పీఓఎస్ మిషన్‌లో నమోదు చేసి రశీదులు అందించాలన్నారు. ఎం ఆర్‌పీ ధరల కన్నా ఎక్కువ ధరలకు ఎరువులు అమ్మితే చర్యలుంటాయన్నారు. అనంతరం అన్నారం బ్యాక్ వాటర్‌తో మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఏడీఏ బానోత్ ప్రసాద్ నాయక్,ఏవో యామని ఉన్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీ ఉద్యోగుల ఉదారత

క్యాజువల్ లేబర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

శ్రీరాంపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాంపూర్ ఓసీపీకి చెందిన ఉద్యోగులు తమ ఉదారత చాటుకున్నారు. ఓసీపీలో క్యాజువల్ లేబర్‌గా పని చేస్తున్న రాములు-మంజుల దంపతుల కుమారుడి మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక వైద్యాల యంలో చేర్పించారు. వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో బీ రిలే ఈపీ ఆపరేటర్లు తలా కొంత వేసుకొని 22,500 జమ చేశారు. అదే రిలే జనరల్ అసిస్టెంట్లు 3 వేల రూపాయలు జమ చేశారు. దీంతో ఆ మొత్తాన్ని రాములు కుటుంబానికి శుక్రవారం ఓసీపీ ఆవరణలో అందించారు. ఈ కార్యక్రమంలో బీ రిలే ఆపరేటర్లు లక్ష్మీనారాయణ, సుధాకర్, రమేష్, దేవేందర్, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, యూనియన్ నాయకులు మోతె లచ్చన్న, రాచర్ల చంద్రమోహన్, బరపటి మారుతి, జనరల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితాను నిలిపివేయండి

దండేపల్లి ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం వెంకటాపూర్ వందుర్‌గూడ పంచాయతీల సంబంధించిన ఓటర్ల జాబితా తుది నిర్ణయం చేసే ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం వందుర్‌గూడ చెందిన గిరిజనులు ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, తహసీల్దార్ రోహత్ దేశ్‌పాండేలకు వేర్వేర్లుగా వినతిపత్రాలను సమర్పించారు. గ్రామ పటేల్ మొకాశి బీర్షావ్ మాట్లాడుతూ అధికారులు వందుర్‌గూడ గ్రామ పంచాయతీ విషయంలో తప్పుడు సమాచారం సమర్పించి వందుర్‌గూడను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారన్నారు. ఈ విషయంపై పున: పరిశీలించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోర్టు వారు ఆదేశించినట్లు వెల్లడించారు. వందుర్‌గూడను ప్రత్యేక పంచాయతీగా గుర్తించకుండా హోల్డ్‌లో ఉంచాలన్నారు. ఓటర్ల జాబితా తుది నిర్ణయం చేసే ప్రక్రియను అధికారులు నిలుపుదల చేయాలని వినతిపత్రాల ద్వారా వందుర్‌గూడ గిరిజనులు కోరారు. కార్యక్రమంలో టేకం భీంరావు, కోవ మారుతీ, సిడం కొమురయ్య పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

మంచిర్యాలక్రైం, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం కాలేజీరోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. ఆటలపోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవో విలాస్, పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, పీఈటీ రాజేందర్, అక్షయ్‌కుమార్, అనూష, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

జైపూర్ : మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్ హాజరై మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీ పద్మ, ఉపాధ్యాయులు రమాదేవి, రమేష్‌బాబు, విజయలక్ష్మీ, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

కోటపల్లి : విద్యార్థుల జీవితాల్లో క్రీడలు భాగం కావాలని మోడల్ స్కూల్‌ప్రిన్సిపల్ రాజశేఖర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో సంబరాలను నిర్వహించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రేషన్ పంపిణీలో జవాబుదారితనం ఉండాలి

అదనపు కలెక్టర్ చంద్రయ్య

భీమిని, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌకదరల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్‌తో పాటు రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ జరగాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూ భారతిలో వచ్చిన అర్జీల పరిష్కారం గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటేష్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇళ్ల పట్టాలు అందజేయాలి

బెల్లంపల్లి, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి పట్టణంలో ఏళ్లుగా నివాసం ఉంటున్నవారికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పట్టాలు అందజేశారని, మరికొంత మంది పట్టాల కోసం డీడీలు చెల్లించి ఎదురు చూస్తున్నారన్నారు.

పారిశుధ్య పనులను చేపట్టాలి

తాండూర్ : గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామపంచాయతీలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

స్కూల్ బ్యాగ్స్ అందజేత

దండేపల్లి: కన్నెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులందరికి శుక్రవారం కన్నెపల్లి బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పార్టీ నాయకులు పంపిణీ చేశారు.

నేడు పార్టీల నాయకులతో సమావేశం

నెన్నెల: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహనలో భాగంగా మండలంలోని గుర్తింపు పొందిన పార్టీల అధ్యక్షకార్యదర్శులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ హై తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు సమావేశ మందిరంలో సభ ప్రారంభమవుతుందన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్ : ఆదివాసీ గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తిర్యాణి మండలం పంగిడిమాదర గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి ఆత్రం అనురాగ్ డెంగ్యూతో మృతిచెందడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం ఆదివాసీ గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, దాసు, కలీందర్‌ఆలీఖాన్, చంద్రశేఖర్, లింగయ్య, మల్లయ్య, రవి, పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

హాజీపూర్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా ప్రథమ మహాసభలు సెప్టెంబర్ 2, 3తేదీల్లో లక్సెట్టిపేట పట్టణంలో నిర్వహించబడతాయని సభలను విజయవంతం చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో హలో విద్యార్థి చలో లక్సెట్టిపేట మహాసభ పోస్టర్లను విడుదల చేశారు.డ్ చేశారు.

పుస్తక ఆవిష్కరణ

దండేపల్లి: మండలం కొర్విచెల్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు శ్రీవెనంక చక్రవర్తి రచించిన విద్యార్థి గళం అనే పుస్తకాన్ని ఎంఈవో దుర్గం చిన్నయ్య ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలోని తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాల సందర్భంగా గిడుగు వెంకటరామమూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు.

నియామకం..

జన్నారం: బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా సంద గోపాల్‌ను శుక్రవారం నియమించినట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య తెలిపారు. నియమించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్‌లు

కోటపల్లి : మండల కేంద్రంలోని పీఎంశ్రీ మోడల్ స్కూల్, కళాశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీగా ఉన్న సీట్లలో స్పాట్ అడ్మిషన్‌లు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు.

6 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్ బైపీసీలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు ఈ నెల 30లోపు స్పాట్ అడ్మిషన్‌లు పొందవ చ్చన్నారు. 9, 10, ఇంటర్ బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కలదని తెలిపారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

మంచిర్యాలక్రైం, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూరేళ్ల నితీష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల నుంచి కళాశాల యాజమాన్యం వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. స్కాలర్‌షిప్‌ను విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఈశ్వర్, శ్రీకర్, శివ, కార్తిక్‌లు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో కుంకుమ పూజలు

మంచిర్యాలక్రైం, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం ఆదిత్య ఎంక్లేవ్ కాలనీలో మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు హరీశ్ రావుతో మహిళలు పుష్పలత, విజయ లక్ష్మీ, స్పందన, కావేరీ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్‌లోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో మహిళలు కుంకుమార్చన చేశారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, అధ్యక్షుడ సురేష్, శ్రావణ్ యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

నస్పూర్ : పట్టణంలోలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి ఆలయంలోని వినాయక మండలి వద్ద కుంకుమార్చన నిర్వహించారు.

మంచిర్యాల కలెక్టరేట్ : అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొలువైన గణపతి మండపంలో కుంకుమ పూజలను నిర్వహించారు. సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాలోని వినాయక మండపల వద్ద మహిళ భక్తులు కుంకుమార్చనలో పాల్గొని పూజలు నిర్వహించారు.

లక్సెట్టిపేట: స్థానిక హిందుపురి కాలనీలోని శివగణపతి భక్తమండలి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.


మందమర్రిరూరల్ : మండల వ్యాప్తంగా మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు శుక్రవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.


నస్పూర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో..


కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



మంచిర్యాలలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు ..మందమర్రి మండలంలో..



పంటలు వర్షార్పణం..

పాత మంచిర్యాలలో గోదావరి వరద ముంపునకు గురైన పత్తి పంట



పాత మంచిర్యాలలో గోదావరి వరదలో మునిగిన పత్తి పంట

- గోదావరి ఉప్పొంగడంతో నీట మునిగిన వరి, పత్తి
- జిల్లాలో 13వేల పై చిలుకు ఎకరాలు వరదలపాలు
- ఒకే రోజు నీట మునిగిన రూ. 17 కోట్ల విలువైన పంట
- ప్రకృతి వైపరీత్యం కారణంగా రైతులకు తీరని నష్టం
- ప్రతిపాదనలకే పరిమితం అవుతున్న పరిహారం చెల్లింపులు

మంచిర్యాల, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం కురిసిన భారీ వర్షాలు రైతులకు తీరని నష్టం మిగిల్చాయి. అల్పపీడన ప్రభావం కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాల కారణంగా నాట్ల దశలో ఉన్న వరి వరదల్లో కొట్టుకు పోగా, ఏపుగా పెరుగుతున్న పత్తిపంట పూర్తిగా నీట మునిగింది. ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నాటి నుంచి నాలుగు దఫాలుగా వర్షాల కారణంగా పంటలు నీట మునగగా, రైతులకు తీరని నష్టం వాటిల్లింది.

జిల్లాలో 13వేల ఎకరాలు పంట నీటిపాలు...

ఈ నెల 28 తేదీన కురిసిన భారీ వర్షం కారణంగా జిల్లాలో 7781 మంది రైతులకు చెందిన 13126 ఎకరాల్లో పంటలు వరద పాలయ్యాయి. భీమిని, తాండూరు, మందమర్రి, నెన్నెల, వేమనపల్లి, కన్నెపల్లి, కోటపల్లి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, కాసిపేట, హాజీపూర్, చెన్నూరు, జైపూరు, జన్నారం మండలాల్లో 3215 మంది రైతులకు చెందిన 4964 ఎకరాల వరి పంట నీట మునగగా, 4538 మంది రైతులకు చెందిన 8107 ఎకరాల పత్తి చేలలో నీరు నిలిచింది. అలాగే 13 మంది రైతులకు చెందిన 35 ఎకరాల మిర్చి, 15 మందికి చెందిన 20 ఎకరాల కూరగాయల సాగు సైతం వర్షార్పణం అయింది. వర్షాల కారణంగా వరికి ఎకరాకు రూ. 10వేల చొప్పున రూ. 4 కోట్ల 96 లక్షల 40 వేల వరకు నష్టం వాటిల్లగా, పత్తి పంటకు ఎకరాకు రూ. 15వేల చొప్పున మొత్తం 12 కోట్ల 16 లక్షల 5వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. వర్షాలకు తోడు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు తెరవడంతో గోదావరి ఉగ్రరూపం దాల్చిన కారణంగా నది పరివాహక ప్రాంతాల్లో శుక్రవారం వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఒక్క పాత మంచిర్యాలలోనే సుమారు వంద ఎకరాలకుపైగా పత్తి పంట నీట మునిగింది.

రైతులపై ప్రకృతి కన్నెర్ర...

ఈ యేడు ప్రకృతి వైపరీత్యం కారణంగా వేలాది ఎకరాల పంట నీట మునిగి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా వివిధ రకాల చేతికి వచ్చిన పంటలు నీటి పాలుకాగా, అల్పపీడన ప్రభావంతోనూ పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. పై మూడు నెలల్లో ఏకంగా 2,310 మందికి చెదిన 3,505 ఎకరాల పంట నీట మునగా, తాజాగా ఈ నెలలో కురిసిన వర్షాలు, వరదల కారణంగా సుమారు వేలాది ఎకరాల వరకు నష్టం వాటిల్లగా సంబంధిత రైతులకు కోట్లాది రూపాయలు నష్టం జరిగింది.

ప్రతిపాదనలకే పరిమితమైన పరిహారం....

అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10వేల పరిహారం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే మార్చి నుంచి మొదలుకొని..

(తరువాయి 7లో)

ఓరియంట్ ఎన్నికల్లో సత్యపాల్‌రావు విజయం

- కార్మికుల భారీ ర్యాలీ

కాసిపేట, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ ఓరియంట్(అదాని) సిమెంట్ కంపెనీలో శుక్రవారం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొక్కిరాల సత్యపాల్ రావుఘన విజయం సాధించారు. రెండు నెలలుగా ఎన్నికల నిర్వహణపై నెలకొన్న వివాదాలు కోర్టుకేసుల నేపథ్యంలో ఎట్టకేలకు శుక్రవారం లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. 257 మంది ఓటర్లతో పాటు 9మంది శిక్షణ పొందుతున్న కార్మికులు ఉన్నారు. శిక్షణ పొందుతున్న 9 మంది కార్మికుల ఓట్లను సీల్డ్‌కవర్‌లో భద్రపరిచారు. 257మంది ఓటర్లకుగాను 256 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్క ఓటరు సూరజ్ చౌదరి అనారోగ్యం భారినపడి ఓటు హక్కు వినియోగించుకోలేకపోయాడు. పోలింగ్ అనంతరం సాయంత్రం 4గంటలకు ప్రారంభమైనఓట్ల లెక్కింపులో ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కొక్కిరాల సత్యపాల్ రా వు 141 ఓట్లు సాధించగా సమీప ప్రత్యర్థి అభ్యర్థి లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ పున్నూరి విక్రమ్‌రావుకు 108 ఓట్లు సాధించాడు. అలాగే ఓరియంట్ సిమెంట్ పర్మనెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ అభ్యర్థి తత్ర భీం రావుకు కేవలం 6 ఓట్లు సాధించారు. ఒక్క ఓటు ఇన్ వాలిడ్‌గా తేలింది. సత్యపాల్‌రావు 37 ఓట్ల ఆధిక్యంతో సమీప అభ్యర్థి పున్నూరి విక్రమ్‌రావుపై విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి యాదయ్య ప్రకటించారు.



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న కంపెనీ అధ్యక్షుడు సత్యపాల్‌రావు

ఇది కార్మికుల విజయం...

ఈ గెలుపుల కార్మికుల విజయం. కార్మికులందరు సమిష్టిగా కష్టపడడంతోనే ఈ విజయాన్ని సాధించా మని గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజేతగా నిలిచిన సత్యపాల్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడుతూ వారి సంక్షేమం కోసం పని చేస్తానన్నారు. ఓరియంట్ ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధికి..

(తరువాయి 7లో)

ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద

హాజీపూర్,ఆగస్టు29(ఆంధ్రజ్యోతి): నాలుగైదు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా నీరువచ్చి చేరుతుండడంతో 40గేట్లు దిగువ గోదావరికి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 5లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి 1700 క్యూసెక్కులు వరద రూపంలో 2లక్షల 37వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండడంతో 40గేట్లు ఎత్తి 7లక్షల50వేల కుసెక్కుల నీటిని దిగువ గోదావరిలోకి వదులుతున్నారు.

కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ నిరసన

నస్పూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : 104 ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ చంద్రయ్య అందించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ సీఐటీయూ మండల కన్వీనర్ సుధాకర్, 104ఉద్యోగులు శ్రీనివాస్, పురుషోత్తం, సత్యం, రాంచందర్, కేశవ్, వెంకటేష్, రాజన్న పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

లక్షెట్టిపేట, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నవతరం సూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేసారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎఫ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిం చాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు పడుతున్న బాధలను కొంచెం చూడాలని ఏలాంటి అవాంచనీయ సంఘటను జరుగక ముందే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో మండల నాయ కులు అభిలాష్, కార్తీక్, రాజేష్, క్రాంతి పాల్గొన్నారు.

ఒక్కటయ్యారు..
బడిని తెరిపించారు..
- ఆరేళ్ల తరువాత మళ్లీ తెరుచుకున్న పాఠశాల
- గ్రామస్థులు, పూర్వ విద్యార్థుల పూర్తి సహకారం
7

రిజిస్టర్ పోస్టుకు సెలవు
- స్పీడ్ పోస్టులో విలీనం
- పెరిగిన సాంకేతికతే కారణం
6

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



వేలాలలో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : వరదల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్, వేలాల గ్రామాల్లో వరద నీటితో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, రైతుల పూర్తి వివరాలతో నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. పలువురు రైతులు పొనూరు, శివ్వారం, వేలాల గ్రామాలకు అధికారులు యూరియాను అందించడం లేదని కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందిస్తామని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

పనులను వేగవంతం చేయాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కన్నెపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంకోసం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నెపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగం బలోపేతం కోసం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, ఉప కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

రైతులకు అండగా ఉంటాం

- గోదావరిని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



కలమడుగు వద్ద గోదావరి నదిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జన్నారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కురుస్తున్న భారీ వర్షాలకు కడెం గేట్లు ఎత్తివే యడంతో నది ఉధృతంగా ప్రవహిస్తుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్, జన్నారం మండలంలోని కలమడుగు మధ్యగల వంతెన వద్దకు వచ్చి శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎగువ వర్షాల వల్ల ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేశారని, దీంతో గోదావరి పరివాహక ప్రాం తాల్లో పత్తితో పాటు పలు పంటలు నష్టం వాటి ల్లిందని వెంటనే అధికారుల ద్వారా అంచనా వేస్తు న్నామన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌కు ఫోన్ చేసి వరద ఉధృ తిపై, పంట నష్టాలపై మాట్లాడారు. వారి వెంట ఆయా గ్రామస్తులు ఉన్నారు.

గత ప్రభుత్వ నిర్ణయం వల్లే
మాతాశిశు ఆసుపత్రికి ఈ దుస్థితి

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ

మంచిర్యాలక్రైం, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): గత టీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్లనే మాతా శిశు ఆసుపత్రికి ఈ దుస్థితి ఏర్పడిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ అన్నారు. మంచిర్యాల పర్యటనలో భాగంగా పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు ఆసుపత్రిని ఖాళీ చేయడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్లనే ఈ దుస్థితి నెలకొందని విమర్శించారు. పక్కనే గోదావరి వరద పోటెత్తడంతో ప్రతి సంవత్సరం ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. 20 కోట్లతో నిర్మించిన ఆసుపత్రి ఇప్పుడు పనికి రాకుండా పోయిందన్నారు. ఆసుపత్రికి వస్తున్న గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇంత పెద్ద ఆసుపత్రి కోట్లు వెచ్చించి నిర్మాణం చేసేటప్పుడు సరైన స్థలం చూపెట్టకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. కాళేశ్వరం పనికి రాకుండా పోయిందని లక్షల కోట్ల నిధులను కమిషన్ల పేరుతో గత ప్రభుత్వంలోని నాయకులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. నాణ్యత లోపాలు పక్కనపెట్టి ఎక్కడ నిర్మించాలన్న సోయికూడ లేకుండా పోయిందన్నారు. ఈ దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తినప్పుడల్లా కింద ఉన్న మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల కారణంగా మునిగిపోవడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం నిర్మించినప్పటి నుంచి మంచిర్యాల చాలా ప్రాంతాల్లో ముంపునకు గురవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఒక్క నీటి చుక్కనీరు కూడ పంట పొలాలకు అందించలేదని విమర్శించారు. ఆయనతో పాటు నాయకులు కేవి ప్రతాప్, అధికారులు పాల్గొన్నారు.



గోదావరి నది ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎంపీ వంశీ, కలెక్టర్ కుమార్ దీపక్

హైటెక్ సిటీ సమస్యలు పరిష్కరించాలి



మున్సిపల్ కమిషనర్ సంపత్‌కు వినతిపత్రం అందజేస్తున్న హైటెక్ సిటీ సభ్యులు

మంచిర్యాలక్రైం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): హైటెక్‌సిటీలో కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని కుక్కల బెడద ఎక్కువైందని వాటి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్ సంపత్‌కి హైటెక్‌సిటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైటెక్‌సిటీలో రోడ్లు అధ్వాన్నంగా తయరాయ్యాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. కాలనీలో విపరీతంగా కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తూ పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాటిపై కూడ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ అధ్యక్షులు కిషన్‌రావు, కార్యదర్శి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నీల్వాయి సహకార సంఘం కార్యాలయంలో క్యూలో ఉన్న రైతులు

యూరియా కోసం రైతుల బారులు

వేమనపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మండల రైతులు శుక్రవారం నీల్వాయి సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా బస్తాలకోసం నిరసన వ్యక్తం చేశారు. మంచిర్యాల నుంచి లారీల్లో 450యూరియా బస్తాలు సహకారసంఘం గోదాంకు వచ్చాయి. దీంతో రైతులు భారీసంఖ్యలో చేరుకుని క్యూలైన్‌లో నిల్చున్నారు. వ్యవసా యాధికారి వీరన్న, సహకారసంఘం సభ్యుల సమక్షంలో యూరియా బస్తాలను పం పిణీ చేస్తుండగా 10ఎకరాలు ఉన్న రైతుకు సైతం ఒక్క యూరియాబస్తా ఇవ్వడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు. 250 మందికి యూరియా బస్తాలు అందించగా మిగిలిన 200 బస్తాలుకూడా రైతులకు పంపిణీ చేయాలని ఆందోళన చేపట్టారు. దీంతో వ్యవసాయాధి కారి వీర న్న మాట్లాడుతూ మిగిలిన యూరియా బస్తాలు వేరే గ్రామంలోని రైతులకు పంపిణీ చేయాల్సి ఉందని చెప్పారు. దీంతో రైతులు తమకే పంపిణీ చేయాలని పట్టు బట్టడంతో బస్తాలను పంపిణీ చేశారు.